
9
19
10
8
1
333

www.manatelangana.news
మన తెలంగాణ

# సిఎం కప్ విజేతలను అభినందించిన ప్రిన్సిపాల్



మనతెలంగాణ/రామగిరి : మంథని నియోజకవర్గ స్థాయి సిఎం కప్ విజేతలైన జెఎన్‌టియు మంథని విద్యార్థులను ప్రిన్సిపాల్ బి విష్ణువర్ధన్ సోమవారం ఒక ప్రత్యేక కార్యక్రమంలో అభినందించారు. మంథనిలో జరిగిన నియోజకవర్గ స్థాయి కబడ్డీ పోటీల్లో విజేతగా, వాలీబాల్, ఖో ఖోలో ద్వితీయ బహుమతులు సాధించారు. వీరిని ప్రిన్సిపాల్ పేరుపేరున అభినందిస్తూ రాబోయే జిల్లా స్థాయి పోటీల్లో రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పరిపాలనాధికారి సుమన్, ఫిజికల్ డైరెక్టర్లు పింగిళి కృష్ణారెడ్డి, జి సునీల్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
10 Feb 2026 - Page 5

# రాబోయే జిల్లా స్థాయి పోటీల్లో విద్యార్థులు రాణించాలి

**- ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్**

**సూర్య సెంటినరీ కాలనీ**



రాబోయే జిల్లా స్థాయి పోటీల్లో విద్యార్థులు రాణించాలని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ బులుసు విష్ణువర్ధన్ అన్నారు.మంథని నియోజకవర్గ స్థాయి సీఎం కప్ విజేతలైన జేఎన్టీయూ మంథని విద్యార్థులను ప్రిన్సిపాల్ బులుసు విష్ణువర్ధన్ సోమవారం ఒక ప్రత్యేక కార్యక్రమంలో అభినందించారు. మంథనిలో జరిగిన నియోజకవర్గ స్థాయి కబడ్డీ పోటీల్లో విజేతగా, వాలీబాల్, ఖోఖో లో ద్వితీయ బహుమతులు సాధించారు. వారిని ప్రిన్సిపాల్ బులుసు విష్ణువర్ధన్ పేరుపేరునా అభినందిస్తూ రాబోయే జిల్లా స్థాయి పోటీల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి సుమన్, ఫిజికల్ డైరెక్టర్లు పింగళి కృష్ణారెడ్డి, జి.సునీల్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

అక్షరం
10 Feb 2026 - Page 5
epaper.aksharamtelugudaily.com

కుమార్,పంచాయితీ పాలకవర్గం, పంచాయితీ కార్యదర్శి బాలకిషన్ పాల్గొన్నారు

# సీఎం కప్ విజేతలను అభినందించిన ప్రిన్సిపల్



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఫిబ్రవరి 09 అక్షరం న్యూస్:**
మంథని నియోజకవర్గ స్థాయి సిఎం కప్ విజేతలైన జెఎన్టియు మంథని విద్యార్థులను ప్రిన్సిపాల్ బి విష్ణువర్ధన్ సోమవారం ఒక ప్రత్యేక కార్యక్రమంలో అభినందించారు. మంథనిలో జరిగిన నియోజకవర్గ స్థాయి కబడ్డీ పోటీల్లో విజేతగా, వాలీబాల్, ఖో ఖోలో ద్వితీయ బహుమతులు సాధించారు. వీరిని ప్రిన్సిపాల్ పేరుపేరున అభినందిస్తూ రాబోయే జిల్లా స్థాయి పోటీల్లో రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పరిపాలనాధికారి సుమన్, ఫిజికల్ డైరెక్టర్లు పింగిళి కృష్ణారెడ్డి, జి సునీల్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
15 Feb 2026 - Page 14

# సీఎం కప్ రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ కు ఎంపికైన క్రీడాకారులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన జిల్లా స్థాయి సీఎం కప్ బ్యాడ్మింటన్ పోటీల్లో గెలు పొంది రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారుల వివరాలను అధికారులు వెల్లడించారు. జూనియర్, సబ్ జూనియర్ బాలబాలికల కు నిర్వహించిన పోటీల్లో జిల్లాకు చెందిన 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన అండర్-15 బాలికల విభాగంలో కె.ఆరాధ్య, ఎం.అఖిల్, ఎన్.వనిత, వంశిక దేవద, వై.సమన్విత ఉన్నారు. అండర్-19 విభాగంలో ఎం.పవిత్ర, ఎం.మైథిలి, టి.జోషిక, టి.సంజన, ఎన్.శృతిలు జిల్లా స్థాయిలో గెలిచి రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారు. బాలుర అండర్-15 విభాగంలో వి.గౌతమ్ సాయి, ఎస్.జస్విత్, బి.సాయి చరణ్, ఆర్ .శ్రావణ్ కుమార్, టి.వరుణ సాయిలు జిల్లా జట్టుకు ఎంపికైనారు. అండర్-19 బాలుర విభాగంలో కె.నందన్, కె.వరుణ్ ప్రసాద్, పి. చిరంజీవి చారి,పి.భరత్ చంద్ర రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధించారు. సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులను మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎం.ఉదయ్ కుమార్ అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో రాణించి జిల్లా ఖ్యాతిని రాష్ట్రానికి ఇనుమడింప చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్లు పింగళి కృష్ణారెడ్డి, జి.సునీల్ కుమార్, ఎ.విజయ్ కుమార్, వల్లంభట్ల శ్రీనివాస్, సమ్మయ్య, పెటా అధ్యక్షుడు వేల్పుల సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు
epaper.eenadu.net

# సీఎం కప్ రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపిక

**కమాన్‌పూర్(సెంటినరీకాలనీ), న్యూస్‌టుడే:** రామగిరి మండలం పన్నూరులోని జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో జిల్లా స్థాయి సీఎం కప్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించారు. ఇందులో గెలుపొందిన విజేతలు రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. జూనియర్, సబ్ జూనియర్ బాలబాలికలకు నిర్వహించిన పోటీల్లో జిల్లాకు చెందిన 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు. రాష్ట్ర స్థాయికి అండర్-15 బాలికల విభాగంలో ఆరాధ్య, అఖిల్, వనిత, వంశిక దేవత, సమన్విత ఎంపికయ్యారు. అండర్-19 విభాగంలో పవిత్ర, మైథిలి, జోషిక, సంజన, శ్రుతి, అండర్-15 బాలుర విభాగంలో గౌతమ్‌సాయి, జస్విత్, సాయిచరణ్, శ్రావణ్‌కుమార్, వరుణ్‌సాయి రాష్ట్రస్థాయిలో ఆడనున్నారు. అండర్-19 బాలుర విభాగంలో నందన్, వరుణ్‌ప్రసాద్, చిరంజీవచారి, భరత్‌చంద్ర రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధించారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులను జేఎన్టీయూ కళాశాల ప్రిన్సిపల్ విష్ణు వర్ధన్ అభినందించారు. ఫిజికల్ డైరెక్టర్లు కృష్ణారెడ్డి, సునీల్‌ప్రసాద్, విజయ్‌కుమార్, శ్రీనివాస్, సమ్మయ్య, పెటా అధ్యక్షులు సురేందర్ పాల్గొన్నారు.



బాలికల జట్టుతో నిర్వాహకులు

Date : 15/02/2026 EditionName : TELANGANA( PEDDAPALLE ) PageNo : 03

సాక్షి

# రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



రామగిరి(మంథని): పన్నూర్‌లోని మంథని జేఎన్టీయూలో శనివారం నిర్వహించిన జిల్లా స్థాయి సీఎం కప్ బ్యాడ్మింటన్ పోటీల్లో పలువురు క్రీడాకారులు ప్రతిభచూపి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. జూనియర్, సబ్ జూనియర్ బాల, బాలికలకు నిర్వహించిన పోటీల్లో 300 మంది హాజరయ్యారు. అండర్– 15 బాలికలులో ఆరాధ్య, లఖిల్, వనిత, వంశిక, దేవద, సమన్విత, అండర్– 19లో పవిత్ర, మైథిలి, జోషిక, సంజన, శృతి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. బాలురు అండర్– 15లో గౌతమ్, జస్వీత్, సాయిచరణ్, శ్రావణ్ కుమార్, వరుణ్ సాయి, అండర్– 19లో నందన్, వరుణ్ ప్రసాద్, చిరంజీవచారి, భరత్ చంద్ర రాష్ట్రస్థాయి పోటీల్లో ఆడుతారు.

15/02/2026 | Peddapalli District | Page : 7
Source : https://epaper.sakshi.com/

ఆంధ్రప్రభ

# సీఎం కప్ రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్‌కు క్రీడాకారుల ఎంపిక

**రామగిరి, ఫిబ్రవరి 14 (ఆంధ్రప్రభ):** మంథని జేఎన్టీయు ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన జిల్లా స్థాయి సీఎం కప్ బ్యాడ్మింటన్ పోటీల్లో గెలుపొంది రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారుల వివరాలను అధికారులు వెల్లడించారు. జూనియర్, సబ్ జూనియర్ బాలబాలికలకు నిర్వహించిన పోటీల్లో జిల్లాకు చెందిన 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన అండర్- 15 బాలికల విభాగంలో కె.ఆరాధ్య, ఎం.లఖిల్, ఎన్.వనిత, వంశిక దేవద, వై.సమన్విత ఉన్నారు. అండర్- 19 విభాగంలో ఎం.పవిత్ర, ఎం. మైథిలి, టి. జోషిక, టి.సంజన, ఎన్.శృతిలు జిల్లా స్థాయిలో గెలిచి రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారు. బాలుర అండర్ 15 విభాగంలో వి.గౌతమ్ సాయి, ఎస్.జస్విత్, బి.సాయిచరణ్, ఆర్.శ్రావణ్ కుమార్, టీ.వరుణ్ సాయిలు జిల్లా జట్టుకు ఎంపికయ్యారు. అండర్- 19 బాలుర విభాగంలో కె.నందన్, కె.వరుణప్రసాద్, పి.చిరంజీవచారి, పి భరత్ చంద్రలు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధించారు. సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులను మంథని జెఎన్టీయు ఇంజనీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎం.ఉదయ్‌కుమార్ అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించి జిల్లా ఖ్యాతిని రాష్ట్రానికి ఇనుమడింపచేయాలన్నారు. ఫిజికల్ డైరెక్టర్లు పింగిళి కృష్ణారెడ్డి, జి.సునీల్ కుమార్, ఎ.విజయ్‌కుమార్, వల్లంభట్ల శ్రీనివాస్, సమ్మయ్య, పెటా అధ్యక్షులు వేల్పుల నురేందర్‌లు పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్‌కు ఎంపికైన క్రీడాకారులు

సాక్షి

# విద్యార్థులకు అభినందన



విద్యార్థులతో ప్రిన్సిపాల్ డా.బి.విష్ణువర్ధన్

రామగిరి: సీఎం కప్ రెండో విడత జిల్లాస్థాయి పోటీల్లో గెలుపొంది రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను బుధవారం జేఎన్టీయూ కళాశాల ప్రిన్సిపాల్ డా.బులుసు విష్ణువర్ధన్ అభినందించారు. సుల్తానాబాద్‌లో జరిగిన జిల్లాస్థాయి కబడ్డీ, సైక్లింగ్ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులను అభినందించారు. సైక్లింగ్‌లో ఎం.మైత్రి, ఈ.సృజన, వాలీబాల్‌లో కె.విజేత, బి.అనుశ్రీ, కబడ్డీలో డి.అక్షయ్, బ్యాడ్మింటన్‌లో పవిత్ర, ఎం.మైత్రి, బాలుర కబడ్డీలో ఎల్.సత్యసాయి, బి.లక్ష్మన్ రాథోడ్, బి.శ్రీనివాస్, సీ.హెచ్.ప్రభాస్, బి.రఘుపతి, వాలీబాల్‌లో టి.సాయి, జె.జనార్ధన్, డి.భరత్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వైస్ ప్రిన్సిపాల్ ఎం.ఉదయ్‌కుమార్, పరిపాలనాధికారి సుమన్‌రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్లు పింగిళి కృష్ణారెడ్డి, జి.సునీల్‌కుమార్ ఉన్నారు.

నమస్తే తెలంగాణ

జైన రమాదేవి,ఎతిరి సాయి కుమార్ అభినందించారు.

# క్రీడా పోటీల్లో జేఎన్‌టీయూ విద్యార్థుల ప్రతిభ



**విజేతలను అభినందిస్తున్న జేఎన్‌టీయూ కళాశాల ప్రిన్సిపాల్**

రామగిరి, ఫిబ్రవరి 18: సీఎం కప్ జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో స్థానిక జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపారని ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్, వైస్ ప్రిన్సిపాల్ ఉదయ్ కుమార్‌లు అభినందించారు. కళాశాల ఆవరణలో బుధవారం జరిగిన కార్యక్రమంలో సుల్తానాబాద్‌లో జరిగిన జిల్లా స్థాయి కబడ్డీ, సైక్లింగ్ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులను సత్కరించారు. రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించడంపై అభినందించారు. కాగా సైక్లింగ్ విభాగంలో ఎం.మైత్రి, సృజన, వాలీబాల్‌లో కే.విజేత, అనుశ్రీ, కబడ్డీ పోటీల్లో అక్షయ, బ్యాడ్మింటన్‌లో పవిత్ర, మైత్రిలు ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. బాలుర కబడ్డీ పోటీల్లో ఎల్.సత్యసాయి, లక్ష్మణ్ నాయక్, బీ.శ్రీనివాస్, సీహెచ్ ప్రకాశ్, రఘుపతి, వాలీబాల్‌లో టీ.సాయి, జనార్ధన్, ఐరత్‌లు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు..

సూర్య
www.suryaa.com
19 Feb 2026 - Page 12

# జిల్లా స్థాయి పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపాల్

సూర్య, సెంటినరీ కాలనీ



సీఎం కప్ రెండవ దఫా జిల్లా స్థాయి పోటీల్లో గెలుపొందిన మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులను ప్రిన్సిపాల్ బి.విష్ణువర్ధన్, వైస్ ప్రిన్సిపాల్ ఎం.ఉదయ్ కుమార్ అభినందించారు. బుధవారం కళాశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో సుల్తానాబాద్‌లో జరిగిన జిల్లా స్థాయి కబడ్డీ, సైక్లింగ్ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులను అభినందించారు. అలాగే జిల్లా జట్టుకు ఎంపికై రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు వెళుతున్న సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. సైక్లింగ్‌లో ఎం.మైత్రి, ఇ.సృజన, వాలీబాల్లో కె.విజేత, బి అనుశ్రీ, కబడ్డీ డి. అక్షయ, బ్యాడ్మింటన్‌లో ఎం. పవిత్ర, ఎం.మైత్రిలు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. అలాగే బాలుర కబడ్డీలో ఎల్.సత్యసాయి, బి. లక్ష్మణ్ రాథోడ్, బి.శ్రీనివాస్, సిహెచ్.ప్రభాస్, బి.రఘుపతి, వాలీబాల్ టి.సాయి, జె.జనార్ధన్, డి.భరత్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి సుమన్, ఫిజికల్ డైరెక్టర్లు పింగిళి కృష్ణారెడ్డి, జి.సునీల్ కుమార్, క్రీడాకారులు పాల్గొన్నారు.